

తెలంగాణ కేకలు

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 252 మంగళవారం 13 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-



ఇది ఓట్ల దొంగతనమే:

మంత్రి శ్రీధర్ బాబు

ఓటర్ల జాబితా సవరణ పై ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన

ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, నేతలు

సీఈసీని తొలగించాలని డిమాండ్

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో భారీ నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ, సుప్రీం కోర్టు వరకు మార్చ్ చేస్తామని ఈ సందర్భంగా నేతలు హెచ్చరించారు. – మిగతా 2లో

జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి లేదన్న ఢిల్లీ పోలీసులు



ప్రత్యామ్నాయంగా మూడు స్థలాలను సూచిస్తూ ఉత్తర్వులు

రామ్‌లీలా మైదాన్, బురారీ మైదాన్, సీబీడీ గ్రౌండ్‌లను సూచించిన పోలీసులు

కమిటీ సిఫారసుల మేరకు జంతర్ మంతర్‌ను నిర్దేశిత నిరసన స్థలాల జాబితా నుంచి తొలగింపు

ప్రతిపక్షాలు, కార్యకర్త పార్టీ నిరసనల నేపథ్యంలో పోలీసుల నిర్ణయానికి ప్రాధాన్యం

ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు

కేంద్రం పై రేవంత్ రెడ్డి ఫైర్

కేంద్ర ప్రభుత్వం ఈసీని దుర్వినియోగం చేస్తోందన్న సీఎం రేవంత్

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపణ

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు



రేవంత్ సర్కారు పై రాజగోపాల్ రెడ్డి ఫైర్..

టెండర్లలో భారీ అవకతవకలంటూ ఆరోపణ!

రేడియల్ రోడ్ టెండర్లలో అవకతవకలంటూ రాజగోపాల్ రెడ్డి ఆరోపణ



తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. -2లో

సౌదీ పై హూతీల దాడులతో పెరిగిన ప్రాంతీయ ఉద్రిక్తతలు

యెమెన్‌లో సౌదీ మద్దతుతో ప్రభుత్వ దళాల ఎదురుదాడి

అమెరికా ప్రత్యక్ష సైనిక చర్య చేపట్టే అవకాశంపై చర్చ

సౌదీ రక్షణకు టర్కీ, పాకిస్థాన్ మద్దతు కీలకం

హూతీల క్షిపణులు, డ్రోన్లు సౌదీకి సవాలు





ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా

ప్రభుత్వం పై హరీశ్ రావు ఫైర్

రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి

కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ

2

వాట్సాప్‌లో 'NO' అని రిప్లై ఇస్తే బ్యాంక్ ఖాతా ఖాళీ



ఓటీపీ చెప్పాల్సిన పనిలేదు, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయక్కర్లేదు.. కేవలం 'NO' అని రెండక్షరాల సమాధానం ఇస్తే చాలు.. మీ బ్యాంక్ ఖాతాలోని సొమ్ము క్షణాల్లో మాయం! సాంకేతికతను వాడుకుని సైబర్ నేరగాళ్లు వన్నిన ఈ సరికొత్త పన్నాగం ఇప్పుడు పెను సవాలుగా మారింది. 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్'గా పిలుస్తున్న ఈ ప్రమాదకరమైన మోసంపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. – మిగతా 2లో

పొన్నం ప్రభాకర్ సవాల్ కు రాంచందర్ రావు స్పందన



ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

ఓట్లు కోల్పోయిన వారిని ఆధారాలతో సహా మీ ముందుకే తెస్తానన్న పొన్నం

ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని రాంచందర్ రావు డిమాండ్

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా సవరణలో పేర్ల తొలగింపు అంశం పై ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ సవాల్ విసిరారు. – మిగతా 2లో

ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరేకుల ఓట్లను తొలగించడానికి వాడుకుంటోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా.. బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతిపదికన ప్రజలను విభజించి, ధనవంతులు-బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు-గిరిజనులు-బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

పొన్నం ప్రభాకర్ సవాల్ కు రాంచందర్ రావు స్పందన

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా సవరణలో పేర్ల తొలగింపు అంశంపై ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ సవాల్ విసిరారు. ఓటర్ల జాబితాల సవరణపై బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఓట్ల తొలగింపుపై రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "రాంచందర్ రావు తేదీ, సమయం ప్రకటిస్తే.. ఓటు హక్కు కోల్పోయిన వారిని ఆధారాలతో సహా ఆయన ముందుకే తీసుకొస్తాను" అని పొన్నం స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ ప్రక్రియలో పొరపాట్లు జరిగితే సరిదిద్దాల్సింది పోయి, బీజేపీ నేతలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. మంత్రి పొన్నం సవాల్‌పై స్పందించిన రాంచందర్ రావు... ఓట్లు తొలగించబడినట్టు చెబుతున్న ఒక 10 మందిని ఎన్నికల సంఘం కార్యాలయానికి తీసుకురావాలని ప్రతి సవాల్ విసిరారు. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని అమలు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకం నుంచి వైదొలగగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి ఫసల్ బీమా యోజనలో చేరాలని ఈ ఏడాది మార్చిలోనే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మొత్తంమీద, ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

సౌదీ పై హూతీల దాడులతో పెరిగిన ప్రాంతీయ ఉద్రిక్తతలు

మధ్యప్రాచ్యంలో ఇప్పటికే రగులుతున్న యుద్ధాగ్ని మరింత విస్తరించే ప్రమాదం కనిపిస్తోంది. సౌదీ అరేబియాపై హూతీల దాడులు.. యెమెన్‌లో సౌదీ మద్దతుతో జరుగుతున్న సైనిక చర్యలు.. అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగే అవకాశాలు.. ఈ పరిణామాలన్నీ ప్రాంతీయ సంక్షోభాన్ని మరో స్థాయికి తీసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. సౌదీపై దాడులతో మొదలైన తాజా ఉద్రిక్తత.. అమెరికా, టర్కీ, పాకిస్థాన్‌లనూ ఈ ఘర్షణలోకి లాగుతుందా? అన్న ఆందోళనలు పెరుగుతున్నాయి. సౌదీ రాజధాని రియాద్‌లోని ప్రధాన విమానాశ్రయం పై శనివారం జరిగిన దాడిలో 12 మంది మరణించగా, దాదాపు 300కు పైగా మంది గాయపడ్డారు. ఆదివారం మరో దాడిలో ఒకరు మరణించగా, 11 మంది గాయపడ్డారు. ఈ దాడులకు తామే బాధ్యులమని హూతీలు ప్రకటించారు. యెమెన్ రాజధాని సనాపై సౌదీ దాడులకు ప్రతిస్పందనగానే వీటిని చేపట్టినట్లు పేర్కొన్నారు. యెమెన్‌లో కీలక ప్రాంతాలపై హూతీలు పట్టు సాధించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఎర్ర సముద్రం దక్షిణ ద్వారం వద్ద ఉన్న 'బాబ్ అల్ మండెబ్' జలసంధి సమీపంలో హూతీలు భూభాగాలను ఆక్రమించారు. ప్రపంచ వాణిజ్య నౌకాయానానికి ఈ మార్గం అత్యంత కీలకం. దీంతో యెమెన్ ప్రభుత్వ దళాలు ఎదురుదాడి ప్రారంభించాయి. వాటికి సౌదీ యుద్ధవిమానాలు మద్దతిస్తున్నాయి. హూతీల అధీనంలోని మొఖా ఓడరేవును తిరిగి స్వాధీనం చేసుకున్నామని సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో హూతీలు సౌదీపై దాడులను తీవ్రతరం చేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

అమెరికా రంగంలోకి దిగుతుందా?

సౌదీపై దాడుల్లో ఓ అమెరికా పౌరుడు మరణించడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఒత్తిడి పెరుగుతోంది. హూతీలపై అమెరికా దాడులు చేపడుతుందా? అని ప్రశ్నించగా.. ఆ అవకాశాన్ని పరిశీలిస్తామని ట్రంప్ చెప్పారు. సౌదీకి ప్రత్యక్ష సైనిక సహాయం, గగనతల రక్షణ వ్యవస్థల బలోపేతం, నిఘా సమాచారాన్ని పంచుకోవడం వంటి చర్యలు అవసరమని అమెరికా నిఘా విభాగంలో పనిచేసిన వీలియం ఉషర్ అభిప్రాయపడ్డారు. అయితే ఇరాన్‌తో ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చూడాలన్నది వాషింగ్టన్ ముందున్న సవాలు.

టర్కీ, పాకిస్థాన్ పాత్ర కీలకం

సౌదీ అరేబియాతో ఆగస్టులో రక్షణ ఒప్పందం కుదుర్చుకున్న టర్కీ పాకిస్థాన్‌ల పైనా ఇప్పుడు దృష్టి పడింది. సౌదీ రక్షణకు సైనికులు లేదా ఆయుధాలను అందించే అవకాశాలపై ఈ దేశాలు సానుకూల సంకేతాలిచ్చాయి. అయితే హూతీలపై దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొనే విషయాన్ని టర్కీ తోసిపుచ్చింది. ఈ దేశాలు ఎంతవరకు సౌదీకి అండగా నిలుస్తాయన్నది కీలకంగా మారింది.

చమురు, వాణిజ్యంపై ప్రభావం

సౌదీ పై దాడులతో విమానాశ్రయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. అంతర్జాతీయ విమానయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి. రియాద్‌లో జరగాల్సిన కీలక వ్యాపార కార్యక్రమాలపైనా ప్రభావం పడుతోంది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్న సౌదీకి ఈ పరిణామాలు సవాలుగా మారాయి. మరోవైపు, హూతీల వద్ద ఇరాన్ రూపకల్పన చేసిన బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. చౌకగా తయారు చేయగల డ్రోన్లతో సుదూర దాడులు చేసే సామర్థ్యం ఆ ముఠాకు ఉండటం సౌదీకి పెద్ద సమస్యగా మారింది.

యుద్ధం విస్తరించే ప్రమాదం

హూతీల దాడులను అడ్డుకోవడం సౌదీకి అంత సులభం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో సౌదీ, అమెరికా దాడులను ఎదుర్కొన్నప్పటికీ ఆ ముఠా తన సామర్థ్యాలను నిలబెట్టుకుంది.ఇప్పుడు సౌదీ మరింత తీవ్రంగా స్పందిస్తే హూతీలు ప్రతిదాడులకు దిగే అవకాశం ఉంది. అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే ఘర్షణ మరింత విస్తరించవచ్చు. అదే జరిగితే యెమెన్‌కే పరిమితమైన పోరు.. మధ్యప్రాచ్యంలోని మరిన్ని దేశాలను ప్రభావితం చేసే సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది.

వాట్సాప్‌లో 'NO' అని రిప్లై ఇస్తే బ్యాంక్ ఖాతా ఖాళీ

'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్'గా పిలుస్తున్న ఈ ప్రమాదకరమైన మోసంపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. ఈ మోసం ఎలా పనిచేస్తుందో, దాని నుంచి ఎలా రక్షించుకోవాలో ఆయన సమగ్రంగా వివరించారు.

మోసం ఎలా జరుగుతుందంటే..

సైబర్ కేటుగాళ్లు పక్కా ప్రణాళికతో ఈ మోసానికి పాల్పడుతున్నారు. ముందు గా, గుర్తుతెలియని వాట్సాప్ నంబర్ నుంచి మీ ఫోన్‌కు ఒక సందేశం వస్తుంది. 'మీ బ్యాంక్ ఖాతా నుంచి ఇంత మొత్తం డెబిట్ అయ్యింది' అని ఆ మెసేజ్‌లో ఉంటుంది. అది చూసిన వెంటనే ఎవరైనా కంగారుపడటం సహజం. ఆ కంగారును ఆసరాగా చేసుకుని, వెంటనే మరో సందేశం పంపుతారు. 'ఈ లావాదేవీ మీరు చేయకపోతే, వెంటనే చీ అని రిప్లై ఇవ్వండి' అని అందులో సూచిస్తారు. ఖాతాలో డబ్బులు పోయాయన్న ఆందోళనతో చాలామంది ఆలోచించకుండా 'NO' అని టైప్ చేసి పంపేస్తారు. అక్కడే అసలు మోసం దాగి ఉంది. మీరు 'NO' అని సమాధానం పంపిన మరుక్షణమే, ఆ సందేశంలో కంటికి కనిపించకుండా దాగి ఉన్న మాల్‌వేర్ స్క్రిప్ట్స్ లేదా ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్స్ యాక్టివేట్ అవుతాయి. ఈ ఫైల్స్ హ్యాకర్లకు మీ మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణను (రిమోట్ యాక్సెస్) అందిస్తాయి. దీంతో వారు మీ ఫోన్‌లోని బ్యాంకింగ్ యాప్‌లు, పాస్‌వర్డ్‌లు, ఇతర సున్నితమైన సమాచారాన్ని సులభంగా దొంగిలించి, క్షణాల్లో మీ బ్యాంక్ ఖాతాను పూర్తిగా ఖాళీ చేస్తారు. ఇటీవల ఓ చార్టర్డ్ అకౌంటెంట్ సైతం ఈ మోసం బారిన పడి భారీగా నష్టపోయిన ఘటన ఈ దాడి తీవ్రతకు అద్దం పడుతోంది.

ప్రజలకు సజ్జనార్ కీలక సూచనలు

ఈ ప్రమాదకరమైన మోసం నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవడానికి వీసీ సజ్జనార్ పలు కీలక సూచనలు చేశారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి బ్యాంక్ లావాదేవీల పేరుతో వచ్చే సందేశాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ 'YES' లేదా 'NO' అని రిప్లై ఇవ్వకూడదు. అలాంటి సందేశాలు రాగానే కంగారు పడకుండా, వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేసి, చాట్‌ను పూర్తిగా డిలీట్ చేయాలి. నిజంగా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయిందో లేదో తెలుసుకోవడానికి మీ బ్యాంక్ అధికారిక మొబైల్ యాప్ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెక్ చేసుకోవాలి. వాట్సాప్ సందేశాలను అస్సలు నమ్మవద్దు. ఏ అధికారిక బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ కూడా వాట్సాప్ ద్వారా ఇలాంటి లావాదేవీల ధ్రువీకరణ కోరదని గుర్తుంచుకోవాలి.

మోసపోతే ఏం చేయాలి?

ఒకవేళ పొరపాటున ఎవరైనా ఈ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా 'గోల్డెన్ అవర్'లో స్పందించాలని సజ్జనార్ సూచించారు. వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ '1930'కి కాల్ చేయాలి. లేదా cybercrime.gov.in వెబ్ సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే, దొంగిలించబడిన డబ్బును ఫ్రీజ్ చేసి తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన వివరించారు. కంగారులో ఇచ్చే ఒక్క సమాధానం జీవితకాల సంపాదనను హరించి వేయగలదని, కాబట్టి ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇది ఓట్ల దొంగతనమే: మంత్రి శ్రీధర్ బాబు

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ, సుప్రీంకోర్టు వరకు మార్చ్ చేస్తామని ఈ సందర్భంగా నేతలు హెచ్చరించారు. ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం ఎస్ఐఆర్ ను అడ్డుపెట్టుకుని, తమకు వ్యతిరేకంగా ఉన్న అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తోందని, ఇది ఓట్ల దొంగతనమేనని తీవ్రంగా విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఈసీని పదవి నుంచి తొలగించే వరకు తమ పోరాటం ఆగదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. హిందుస్థాన్ టైమ్స్, పీటీఐ కథనాల ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఓట్లు తొలగించడం దారుణమని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. 'ఓట్ బచావో, దేశ్ బచావో' నినాదంతో ఈ దేశవ్యాప్త ఆందోళనను కాంగ్రెస్ ఉద్ధృతం చేసింది.

జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి లేదన్న ఢిల్లీ పోలీసులు

దేశ రాజధానిలో నిరసనలకు చిరునామాగా ఉన్న జంతర్ మంతర్ విషయంలో ఢిల్లీ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అక్కడ నిరసనలు నిర్వహించేందుకు అనుమతిని రద్దు చేశారు. నిరసనల కోసం ప్రత్యామ్నాయంగా మూడు ప్రాంతాలను ఎంపిక చేశారు. రామ్‌లీలా మైదాన్, బురారీ మైదాన్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్‌లను నిరసన వేదికలుగా ప్రకటించారు. ఢిల్లీ పోలీసుల స్టాండింగ్ ఆర్డర్ నంబర్ ఎల్‌డఓ/48/2026 ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసుల మేరకు జంతర్ మంతర్‌ను నిర్దేశిత నిరసన స్థలాల జాబితా నుంచి తొలగించినట్లు పోలీసులు వెల్లడించారు. కొత్తగా ఎంపిక చేసిన మూడు ప్రాంతాల్లో నిరసనలు, ప్రదర్శనలు నిర్వహించేందుకు సంబంధించిన సవరించిన మార్గదర్శకాలను విడిగా విడుదల చేయనున్నట్లు తెలిపారు. గతంలో జారీ చేసిన 2022 ఏప్రిల్ 28 నాటి స్టాండింగ్ ఆర్డర్‌లో కొంతమేర మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమితో పాటు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనలకు సిద్ధమైన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పైగా ఈరోజే పోలీసులను కలిసిన సీజేపీ నేతలు.. జంతర్ మంతర్ వద్ద నిరసన ఏరోజు చేపట్టాలో పోలీసులే చెప్పాలని కోరారు. అందుకు 24 గంటల అల్టిమేటం కూడా జారీ చేశారు. ఇంతలోనే పోలీసుల నుంచి తాజా నిర్ణయం వెలువడడం గమనార్హం. జంతర్ మంతర్ పరిసరాల్లో భద్రతను పోలీసులు కొనసాగిస్తున్నారు. ఆదివారం పలు మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. కీలక కూడళ్ల వద్ద సిబ్బందిని మోహరించి, రాకపోకలను నియంత్రించారు. అనుమతి లేకుండా గుమిగూడకుండా చర్యలు చేపట్టారు.

రేవంత్ సర్కారు పై రాజగోపాల్ రెడ్డి ఫైర్.. టెండర్లలో భారీ అవకతవకలంటూ ఆరోపణ!

హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. తమ సొంత ప్రభుత్వంలోనే ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరమని ఆయన అన్నారు. మూడు ప్యాకేజీలకు గానూ ఇతర సంస్థల కన్నా రూ.600 కోట్లు తక్కువకు తమ కంపెనీ బిడ్లు దాఖలు చేసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా నిబంధనలు పెట్టి తమను పక్కనపెట్టారని ఆరోపించారు. స్వయంగా ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండే శాఖలోనే ఈ దోపిడీ జరగడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. టెండర్లలో పాల్గొనవద్దని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తనకు ఫోన్లు వచ్చాయని, అయినా తాము పోటీలో నిలిచామని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళతానని స్పష్టం చేశారు. తమ కంపెనీని అనర్హులుగా ప్రకటించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, న్యాయపరంగా సుప్రీంకోర్టు వరకు పోరాడతానని హెచ్చరించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన పరిణామాలనే ఇది గుర్తు చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లోనే ఉంటూ ఇటువంటి అవినీతిపై పోరాటం కొనసాగిస్తానని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

సంపాదకీయం

విశ్వనాథ విస్తృతిని తెలిపే చిన్న కథలు



వేయిపడగలు' వంటి మహా కృతిని రచించిన కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విశ్వరూపాన్ని అచ్చులో రెండు మూడు పేజీలు మాత్రమే ఉండే కథలలోనూ చూడవచ్చు. 'చిన్న కథలు' పేరుతోనే వెలువడిన సంకలనంలో 31 కథలు కనిపిస్తాయి. లోతైన భావాన్నీ, శాశ్వత సత్యాలనూ అందించడానికి కథానిక కూడా అనువైనదేనని కవిసమ్రాట్ నిరూపించారు. చరిత్ర, సామాజిక పరిణామాలు, స్త్రీపురుష సంబంధాలే కాదు, 'ఇంకొక విధం'గా ఉండే పురుష పురుష సంబంధాలను కూడా ఆయన గమనించారు. సంస్కరణవాదం చాలా సందర్భాలలో సంస్కర్తల చేతిలోనే భంగపడిందని చెప్పేందుకు ఎన్నో దృష్టాంతాలు కనిపిస్తాయి. జాలీ దయల గురించి ఉపన్యాసాలు దంచేవారు ఆచరణలో వాటికి కాస్త దూరంగానే ఉంటారని చెప్పినా అతిశయోక్తి కాదు. ఆ విషయంలో సిద్ధాంతం, ఆచరణ రైలు పట్టాల వంటివి. ఎక్కడా కలియలేవు. మనుషులలోని ఈ భేషజాలను, దంద్వ వైఖరిని అత్యంత లాఘవంగా చిత్రించిన కథ 'మాక్లీదుర్గంలో కుక్క'. గుంతకల్లు--బెంగళూరు మార్గంలో ఉన్న చిన్న రైల్వేస్టేషన్ మాక్లీదుర్గం. అక్కడే బతుకుతూ ఉంటుంది ఓ మగ ఊరకుక్క. బెంగళూరు వెళుతున్న ఓ 'పెద్దమనిషి' ఆ స్టేషన్‌లో దిగాడు. వెంట ఒక ఆడ సీమకుక్క ఉంది. ఊరకుక్కకీ, సీమకుక్కకీ 'ప్రథమ దర్శనంలోనే ప్రణయం' ఏర్పడింది. సీమకుక్కను కటకటాలకు కట్టేసి, పెద్దమనిషి సామగ్రి తూకం వేయించడం పనికి దేనికో లోపలికి వెళ్లాడు. స్టేషన్ మాస్టర్ చదువుకున్నవాడు కావడంతో ఆ పెద్దమనిషితో సిద్ధాంత రాద్ధాంత చర్చకు దిగాడు. విషయం-- వర్ణ వ్యవస్థ. స్టేషన్ మాస్టర్ ఉండాలంటాడు. పెద్దమనిషి దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తాడు. పతాక సన్నివేశంలో 'అయితే మీరు వర్ణ వ్యవస్థను తీసిపారవేయాలి అంటారా?' అన్నాడు స్టేషన్‌మాస్టర్. పెద్దమనిషి ఎలాంటి శషభిషలు లేకుండా 'తీసివెయ్యాలంటాను. ఈ వ్యవస్థ మూలంగా అనేక భేదాలేర్పడుతున్నవి. కొందరనవసరంగా తాము గొప్పవాళ్లమ నుకుంటున్నారు. తక్కువ కులాల మీద అధికారం చెలాయిస్తున్నారు. వర్ణాంతర భోజనములూ, వివాహములు జరగవలె. అప్పుడే దేశానికి ముక్తి' అంటూ ప్రకటించాడు. ఇంకో అడుగు ముందుకు వేసి, 'మనవాళ్లు (పెద్దలు) సంఘానికి చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు' అని ముక్తాయించి బయటకు వచ్చాడు. అక్కడి దృశ్యం ఏమిటి? సీమకుక్క ఊరకుక్కను కలుసుకున్నది. సీమకుక్క 'వర్ణభేదం' మరచిపోయినందుకు అప్పటిదాకా అంతా సమానమని ఘోషించిన పెద్దమనిషి ఆనందించలేదు. సరికదా, పట్టలేనంత ఆగ్రహంతో తన దగ్గరున్న కర్రతో ఊరకుక్కని చావగొట్టాడు. సీమకుక్కకి నాలుగు మాత్రమే వడ్డించాడు. తన తోలుపెట్టె తెరిచి తువాళ్లు, సబ్బు తీసి వెంటనే అభ్యంగనం చేయించాడు. విషయం ఏమిటంటే, తన 'జాతిగల' సీమకుక్క రుతువుకు వచ్చింది. తగిన జంటను చూద్దామని కుక్కతో సహా ఆయన బెంగళూరు వెళుతున్నాడు. మధ్యలో ఈ సంకరం జరిగిపోయింది. దాని బొచ్చు, కుచ్చుతోక, ముఖం మీద మచ్చ చూశాక, అది పిల్లలు పెడితే తనకి ఒకటి ఇమ్మని స్టేషన్‌మాస్టర్ కోరాడు. దీనికి కొనసాగింపు-- ఇద్దరు విద్యార్థుల సంభాషణ. స్టేషన్‌లో ఉన్న మిఠాయి దుకాణంలో ఏదో కొని, తింటూ మాట్టాడుకుంటూ ఉంటారు. ఎవరికీ దయాదాక్షిణ్యాలు లేవన్నది వారు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇంతలో ఆ ఊరకుక్క వాళ్ల దగ్గరికి వచ్చి తోక ఊపుతుంది. కాస్తయినా విదిలించలేదు సరికదా, ఒకడు బూటు కాలితో డొక్కలో తన్నాడు. తల్లిడిల్లిపోయింది కుక్క. అదే మిఠాయి దుకాణం వాడు పడేసినదేదో తిని కుక్క జబ్బు పడిపోయింది. నెల్లాళ్లకి ఒకసారి మాత్రమే మార్చే నూనెలో తయారై వచ్చిన మిఠాయి అది. పైగా ఈసారి ఈ దౌర్భాగ్యపు ఊరకుక్క కనిపిస్తే నరికి చంపేయాలని ప్రతిన పూనిన పెద్దమనిషి ఆశ నెరవేరకుండా చనిపోయింది కూడా. కొన్నాళ్లకి మళ్లీ పెద్దమనిషి ఆ స్టేషన్‌లో దిగాడు. కుక్కని బెంగళూరు తీసుకుపోయాడు కానీ, అది అవతలి జాతికుక్కతో కలయికకు అంగీకరించలేదు. పైగా 'మీ కుక్క' తన కుక్కను పాడు చేసిందని, ఫలితంగా రెండు పిల్లలు పుట్టాయని, వాటికి ఊరకుక్కల పోలికే దాపురించిందని వాపోయాడు. ఒక పిల్ల చచ్చిపోయింది. రెండో దానిని స్టేషన్ మాస్టర్‌కి ఇచ్చి వదిలించుకున్నాడు. కానీ దీనికి తీవ్రమైన మనుష ద్వేషం. తండ్రి మాదిరిగానే అది స్టేషన్‌లోనే బతుకుతూ ఉంటుంది. సిద్ధాంతాల రాద్ధాంతాలతో ఊకదంపుడు మాటలు మాట్లాడేవాళ్లంటే మరీ కోపం. ఇలా ముగించారు కథ. సున్నిత హాస్యంతో నడిచే ఈ కథలో మిఠాయి దుకాణం వర్ణనలు, నెలకోసారి మాత్రమే మార్చే నూనెతో చేసిన వంటకాల గురించి విశ్వనాథ రమణీయంగా చెప్పారు. అన్నట్టు ఈ దుకాణం మీద కూడా కొత్త ఊరకుక్కకి అసహ్యం. ఎందుకంటే అందులోవి తినే తన తండ్రి కుక్క తీసుకుని తీసుకుని పోయింది. ఈ కథను 1936లో రచించారు. విశ్వనాథ వారి ప్రాపంచిక దృష్టికి, విప్లవాల పేరిట సముద్రపు కెరటాల మాదిరిగా ఎగసి, ఊహకు అందనంత అసబద్ధంగా విప్లవ ఫలితాలు ఛిద్రమవుతాయో గమనించారని చెప్పడానికి ఉదాహరణ 'సప్తాశ్వము' కథ. ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన కొన్ని ప్రపంచ దేశాల విప్లవ గమనాలను విశ్వనాథ ఒక దుఃఖంతో చిత్రించారనిపిస్తుంది. కొందరు కలసి ఒక విప్లవం తెచ్చారు. కొన్ని కారణాలతో డామట్ అనే విప్లవనేతను వారిలోనే ఎవరో హత్య చేశారు. అందుకు ఏడుగురిని బాధ్యులను చేసి మరణదండన విధించారు.

తెలంగాణ ఫైర్ డిపార్ట్మెంట్లో ఫైర్‌మెన్‌లకు ప్రస్తుతం జరుగుతున్న అన్యాయం

(హైదరాబాద్అక్టోబర్ 12 తెహెల్కన్యూస్ ప్రతినిధి సాగర్)

మేము పీజీ, బీటెక్ వంటి ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండి(ఉద్యోగానికి 10o2 అర్హత), ఫైర్ కానిస్టేబుళ్లుగా ఉద్యోగాలు చేస్తున్నాము. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు మంటలను ఆర్పడం, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని రక్షించడం వంటి అత్యంత ప్రమాదకరమైన ఫైర్ అండ్ రెస్క్యూ విధులను నిర్వర్తిస్తున్నాము. కానీ మా ప్రధాన విధులకు సంబంధం లేని కార్యాలయ పనులు, కంప్యూటర్ పనులు, ఇతర విధులకు కూడా మమ్మల్ని ఉపయోగించుకుంటున్నారు. ఇదే కాకుండా, ఇప్పటివరకు డ్రైవింగ్ విధులు నిర్వహించని మాపై బలవంతంగా వాహనాలు నడపాలని ఒత్తిడి చేస్తున్నారు. హెవీ మోటార్ వెహికల్ (హ్మావు) లైసెన్స్ ఉంటేనే ఇంక్రిమెంట్లు ఇస్తామని, లేకపోతే ఇవ్వబోమని చెప్పడం మాకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఫైర్ డిపార్ట్‌మెంట్ అనేది అత్యవసర సేవల విభాగం. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాలను, ఆస్తులను రక్షించడానికి అత్యంత వేగంగా సంఘటనా స్థలానికి చేరుకోవాల్సి ఉంటుంది. అలాంటి అత్యవసర పరిస్థితుల్లో తగిన డ్రైవింగ్ శిక్షణ, అనుభవం లేకుండా వాహనాలు నడపడం వల్ల పొరపాట్లు జరిగితే, ప్రమాదాలు సంభవిస్తే, దాని ప్రభావం మా జీవితాలపైనే కాకుండా మా భార్యాపిల్లల భవిష్యత్తుపై కూడా పడుతుంది. మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడవచ్చు. అందువల్ల, 86 G.O. అమలు విషయంలో ఫైర్ కానిస్టేబుళ్లకు జరుగుతున్న అన్యాయాన్ని మీకు తెలియగేస్తున్నాము ఫైర్ కానిస్టేబుల్‌గా నియమితులైన మమ్మల్ని మా ఇష్టానికి వ్యతిరేకంగా డ్రైవర్ విధుల్లోకి పంపించడం మాకు సమ్మతం కాదు. మా నియామకం, అర్హతలు, విధులు, అనుభవం మరియు భద్రతను పరిగణనలోకి తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరుతున్నాము.మా సమస్యలను మానవతా దృక్పథంతో అర్థం చేసుకొని, మా ఉద్యోగ భద్రతతో పాటు మా కుటుంబాల భవిష్యత్తును కాపాడాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాము సార్. ఫైర్ కానిస్టేబుళ్లకు న్యాయం చేయండి సార్. మా హక్కులను కాపాడండి. మా సమస్యకు న్యాయమైన పరిష్కారం చూపండి. G.O 86 కి ముందు ప్రమోషన్స్ ఛానల్ ఫైర్ ఫైటర్ (ఫైర్ కానిస్టేబుల్) నుండి లీడింగ్ ఫైర్ ఫైర్మెన్ (హెడ్ కానిస్టేబుల్) లీడింగ్ ఫైర్ ఫైటర్ నుండి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ (ఫైర్ కానీ G.O 86 తరువాత ఫైర్ ఫైటర్ (ఫైర్ కానిస్టేబుల్)నుండి ఫైర్ ఫైటర్ టెక్నికల్ ఫైర్ ఫైటర్ టెక్నికల్(ఫైర్ డ్రైవర్ ఆపరేటర్) హ్మావు నుండి లీడింగ్ ఫైర్ ఫైర్మెన్ (హెడ్ కానిస్టేబుల్) లీడింగ్ ఫైర్ ఫైటర్ నుండి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ (ఫైర్ SI) ఈ మార్పులు వల్ల 1986, 1991, 1993 బ్యాచ్ ఫైర్ ఫైటర్ గా నియామకం అయినా కూడా ఇంకా లీడింగ్ ఫైర్ ఫైటర్ గానే ఉన్నారు. ఇంకో 2-4 ఇయర్స్ లో రిటైర్మెంట్ ఉన్నవాలకి కూడా ఎవీఎ మరియు కంప్యూటర్ టెస్టులు కంపల్సరీ చేస్తారు కానీ 2011 బ్యాచ్ వాళ్ళు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ (టఱతీవ SI) గా పదోన్నతులు పొందారు. 24 సంవత్సరాల, 16 సంవత్సరాల 18 సంవత్సరాల సీనియర్స్ అయినా ఒక G.O వల్ల జూనియర్స్ అయిపోయారు ఇది అన్యాయం 2011, 2013, 2017, 2020, 2024 బ్యాచ్ ఫైర్మన్లు ఎప్పుడు ఎవీఎ లైసెన్స్ తీసుకొని ఇంకా ప్రోబషన్ పూర్తి కానీ డ్రైవర్ ఆపరేటర్స్ కి కూడా ఒక G.O తో జూనియర్స్ అయిపోయారు. ఎటువంటి ఫైర్ మరియు లేని రెస్క్యూ ఆపరేషన్స్ లో అనుభవం లేని వారు (డ్రైవర్ ఆపరేటర్స్) ఎప్పుడు లీడింగ్ ఫైర్ ఫైటర్స్ అవుతున్నారు, ఫైర్ ఫైటింగ్ అంటే మంటల మీద నీళ్లు కొట్టడం కాదు ప్రతి ఫైర్ ఆక్సిడెంట్ వేరు గా ఉంటుంది, ఏ రెండు ఫైర్స్ ఒక లాగా ఉండవు మరి ఎటువంటి అనుభవం లేని డ్రైవర్ ఆపరేటర్స్ లీడింగ్ ఫైర్ ఫైటర్స్ అవుతున్నారు (2024 డ్రైవర్ ఎపరేటర్ గా నియామకం ఐన ప్రోబిషన్ కాకముందు లీడింగ్ ఫైర్మెటర్ అవుతున్నారు కానీ ఎటువంటి డ్రైవింగ్ అనుభవం లేని ఫైర్ కానిస్టేబుల్ ని డ్రైవర్స్ నో చేస్తున్నారు! ఇంక్రిమెంట్లు, సీనియారిటీ, ప్రమోషన్లే కాదు.. ఫైర్ సిబ్బంది మధ్య సమన్వయానికి కూడా G.O. No..86 సవాలుగా మారిందా? G.O. No.86 ప్రభావం కేవలం ఇంక్రిమెంట్లు, సీనియారిటీ, ప్రమోషన్లకే పరిమితం కాకుండా ఫైర్ ఫైటర్లు (ఫైర్ కానిస్టేబుళ్లు), ఫైర్ డ్రైవర్ ఆపరేటర్ల మధ్య విధుల విషయంలో అపోహలు, అసంతృప్తి, విభేదాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఫైర్ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్‌లో ఫైర్ ఫైటర్ మరియు డ్రైవర్ ఆపరేటర్ ఇద్దరూ ఒకే అగ్నిమాపక బృందంలో కీలక సభ్యులు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు వాహనం సంఘటనా స్థలానికి సురక్షితంగా చేరుకోవడం నుంచి, వాహనాన్ని సరైన స్థలంలో నిలపడం, పంప్ ఆపరేషన్, హోస్ లైన్లు ఏర్పాటు చేయడం, మంటల్లోకి వెళ్లి ఫైర్ ఫైటింగ్ చేయడం, రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించడం వరకు ఇద్దరి మధ్య నిరంతర సమన్వయం అత్యంత అవసరం.అలాంటి అత్యవసర విధుల్లో ఒకరిపై ఒకరికి నమ్మకం, స్పష్టమైన బాధ్యతలు, కమాండ్ చైన్, టీమ్‌వర్క్ లేకపోతే చిన్న సమన్వయ లోపం కూడా ప్రాణాపాయానికి దారితీయవచ్చని వారు చెబుతున్నారు. "ఇంట్లో కన్నా ఫైర్ స్టేషన్‌లోనే ఎక్కువ సమయం" ఫైర్ సిబ్బంది సాధారణ ఉద్యోగుల మాదిరిగా రోజుకు కొన్ని గంటలు మాత్రమే కలిసి పనిచేసేవారు కాదు. 24 గంటల అత్యవసర విధుల్లో



ఒకే బృందంగా పనిచేస్తూ, ఇంట్లో కుటుంబంతో గడిపే సమయం కంటే ఫైర్ స్టేషన్‌లో సహచరులతో గడిపే సమయం ఎక్కువగా ఉంటుంది. అగ్నిప్రమాదం సంభవించిన క్షణం నుంచి ప్రతి సెకను కీలకం. ఆ సమయంలో ఎవరు ఏ పని చేయాలి అనే విషయంలో స్పష్టతతో పాటు, సహచరులపై పూర్తి నమ్మకం ఉండాలి. అయితే ఉద్యోగుల ప్రకారం, పోస్టుల మధ్య ప్రమోషన్ మార్గాలు, సీనియారిటీ, అర్హతలు, విధుల విషయంలో ఏర్పడుతున్న అస్పష్టతలు ఫైర్ సిబ్బంది మధ్య అనవసరమైన పోటీ, అసంతృప్తి, విభేదాలకు కారణమయ్యే అవకాశం ఉంది. ఫైర్ గ్రౌండ్‌లో విభేదాలకు చోటు లేదు ఫైర్ ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ ఫైటర్ ఎవరు, డ్రైవర్ ఎవరు అనే విభజన కంటే "టీమ్‌గా కలిసి ప్రాణాలను కాపాడటం" ముఖ్యం ఒక ఫైర్ ఫైటర్ మంటల్లోకి వెళ్లినప్పుడు బయట ఉన్న బృందంతో అతనికి పూర్తి సమన్వయం అవసరం. డ్రైవర్ ఆపరేటర్ వాహనం, పంప్ మరియు నీటి సరఫరాను సమర్థంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఇద్దరి మధ్య సమన్వయం లోపిస్తే ఆపరేషన్ మొత్తం ప్రభావితమయ్యే ప్రమాదం ఉంది. అందువల్ల ఉద్యోగుల మధ్య విభేదాలను పెంచే విధంగా కాకుండా, ఫైర్ ఫైటర్--డ్రైవర్ ఆపరేటర్‌లను ఒకే రెస్క్యూ టీమ్‌గా బలోపేతం చేసే విధానాలు అవసరమని వారు కోరుతున్నారు."G.O. చిచ్చు పెట్టకూడదు.. టీమ్‌ను బలోపేతం చేయాలి" "మేమంతా ఒకే శాఖలో పనిచేస్తున్నాం. ప్రమాదం వచ్చినప్పుడు ఒకరి ప్రాణం మరొకరి చేతుల్లో ఉంటుంది. అలాంటి సిబ్బంది మధ్య సీనియారిటీ, ప్రమోషన్, పోస్టుల విషయంలో విభేదాలు పెరిగితే దాని ప్రభావం నేరుగా ఫైర్ గ్రౌండ్‌పై పడే ప్రమాదం ఉంది. అందుకే G.O. No..86ను ఉద్యోగుల మధ్య విభేదాలకు కారణమయ్యే విధంగా కాకుండా, అందరి హక్కులను కాపాడుతూ, ఫైర్ టీమ్ సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే విధంగా పునఃపరిశీలించాలి" అని ఫైర్ సిబ్బంది కోరుతున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే ఫైర్ సిబ్బంది మధ్యే సమన్వయం దెబ్బతినే పరిస్థితి రావడం అత్యంత ఆందోళనకరమైన అంశమని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పోస్టుల మధ్య విధులు, బాధ్యతలు, సీనియారిటీ, ప్రమోషన్ మార్గాలపై స్పష్టత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కరెంట్ కోతలతో రైతులకు ఇబ్బందులు చేపంగి జగన్ ఆవేదన

అక్టోబర్ 12 తెహెల్కన్యూస్



కోళ్లపడకల్‌లో తరచూ విద్యుత్ కోతలు, లో-వోల్టేజ్ సమస్యలతో బోర్ల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతు న్నాయని రైతు చేపంగి జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా నిలిచిపో వడంతో పంటలను కాపాడు కు నేందుకు డీజిల్ జనరేట ర్లపై అదనపు ఖర్చు చేయాల్సి వస్తోందని, ప్రభుత్వం నాణ్య మైన విద్యుత్‌ను నిరంతరా యంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

సాగుకు నిరంతర విద్యుత్ అందించాలి -ఎల్కటి రఘుపతి

మహేశ్వరంతెహెల్కా న్యూస్:



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరా యాలతో పంటలకు సాగు నీరు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని కోళ్ల పడకల్ గ్రామ రైతు ఎల్కటి రఘుపతి ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా అందకపోవడం, సరఫరాలో నాణ్యత లోపిం చడం వల్ల వరి, ఇతర పంటలకు నీరందించ లేకపోతు న్నామని రైతులు తెలిపారు. వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవ డంతో పంటలపై ఆందోళన నెలకొందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నాణ్య మైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలని రఘుపతి, రైతులు కోరారు.

తక్కువ ధరలోనే గోల్డెన్ ఇన్ఫ్రా ప్రాజెక్టు వారి దసరా ఆఫర్లు

హైదరాబాద్ : అక్టోబర్ 12తెహెల్కా న్యూస్;



దసరా పండుగను పురస్కరి ంచుకొని తమ గోల్డెన్ ఫార్మ్ లో ప్రజల కోసం ఆఫర్లను ప్రకటిస్తున్నామని గోల్డెన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జె . చెన్నకేశవులు తెలిపారు. ఆయ న ఈ మేరకు సోమ వారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో మాట్లా డారు. తమకు వరంగల్ హైవే, నారాయణఖేడ్ ప్రాంతాలలో ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని అన్నారు. వరంగల్ హైవే ఫేస్ వన్ లో ఎకరం, అరె కరం, పావు ఎకరాల్లో కేవలం రెండు లక్షల బడ్జెట్ తో అన్ని సౌకర్యాలు కల్పించి ఇల్లు కట్టుకునేందుకు అనువుగా విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఇందులో 30 ఫీట్ రోడ్డు, సోలార్, డ్రిప్, ప్లానిటేషన్ సౌకర్యాలు కల్పిస్తు న్నట్లు తెలిపారు.దసరా ఆఫర్ కింద మూడు లక్షల ప్లాటును రెండు లక్షలు చెల్లింపు చేస్తే ఉచిత రిజిస్ట్రేషన్ చార్జీలతో అప్పగిస్తామన్నారు. ఫ్రీ నాలా కనెక్షన్ ఉంటుం దన్నారు. కేవలం ముందస్తు 50 బుకింగ్ లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. నారాయణఖేడ్ (మండలం) అంగిరిక గ్రామంలో కేవలం రూ. లక్ష 50 వేలకు ఒక గుంట భూమి, ఉచిత రిజిస్ట్రేషన్ చార్జీలతో అంది స్తామన్నారు. తమకు అమీర్పేట , ఉప్పల్ ప్రాంతాలలో కార్యాలయాలు ఉన్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు 770 2430519 ను సంప్రదించాలని కోరారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

-డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్

(జనగామ అక్టోబర్ 12 తెహెల్క న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ ఏఐసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ , యాదగిరిగుట్ట మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ సీఈసీ జ్ఞానేష్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజల ఓటుకు ఉన్న విలువను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఓటు హక్కుకు సంబంధించిన అంశాల్లో పారదర్శకత ఉండాలని అన్నారు.రాహుల్ గాంధీ పోరాటం గురించి మాట్లాడుతూ దేశంలో సామాన్య ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన నిరంతరం కష్టపడుతున్నారని డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి తరఫున ప్రశ్నిస్తూ, ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి గొంతు వినిపించాలనే లక్ష్యంతో రాహుల్ గాంధీ చేస్తున్న కృషి అభినంద నీయమని అన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు జనగామ జిల్లా నుంచి డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ , యాదగిరిగుట్ట మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ఇతర కాంగ్రెస్ నాయకులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకుని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

మహిళలను వేధించిన కాంగ్రెస్ ఎంపీ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్ తీరుకు నిరసనగా జనగామలో బీజేపీ మహిళా మోర్చా ఆందోళన

(జనగామ అక్టోబర్ 12 తెహెల్కా న్యూస్‌ప్రతినిధి సాగర్)



జేఎన్‌యూలో 11 మంది మహిళా విద్యార్థినులను లైంగికంగా వేధించి ఉద్యోగం నుండి తొలగించబడిన కాంగ్రెస్ ఎంపీ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్ (ఇన్నర్ మణిపూర్ ఎంపీ) తీరును నిరసిస్తూ, జనగామ జిల్లా కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జనగామ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి జీవనజ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షులు సౌడ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. గురువుగా ఉండి విద్యార్థినులను కూతుర్లలా చూడాల్సిన ప్రొఫెసర్, ఎంపీ అయిన వ్యక్తి మార్కుల పేరుతో వేధించడం దారుణమని, ఇది గురు–శిష్య సంప్రదాయాన్ని మంటగలిపే చర్య అని మండిపడ్డారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పే రాహుల్ గాంధీ తన పార్టీ ఎంపీ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తక్షణమే ఆ ఎంపీని పార్టీ నుండి బహిష్కరించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ, కాంగ్రెస్ ఎంపీ అకోయిజమ్ మరియు రాహుల్ గాంధీ చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల ఉమారాణి జిల్లా ప్రధాన కార్యదర్శి యేనగందుల కళ్యాణి పెద్దోజు సంతోషి ముస్కు స్వప్న ఉపాధ్య క్షురాలు సీతా శ్యామలాదేవి గణపురం రమాదేవి గాదెపాక శ్వేత రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్ మారుపాక సుధాకర్ పెద్దోజు జగదీష్ డాక్టర్ వెంకటేశ్వర్లు సట్ల రమణ దూసరి శివకృష్ణ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 12

ఓటు చోరీ అంటే ప్రజాస్వామ్యంపై దాడి ఓటర్ల హక్కుల పరిరక్షణకు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పోరాటం చేస్తుంది టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం." తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర పార్టీ నాయకులు పెద్ద ఎత్తున న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని, కోట్లాది మంది పౌరుల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలు ప్రజాస్వామ్య పునాదులనే బలహీనపరుస్తాయని అన్నారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదా రీతనం తప్పనిసరిగా ఉండాలని, ఓట్ల తొలగింపు, ఓటర్ల హక్కులకు విఘాతం కలిగిందనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ప్రభావంలో ఎన్నికల సంఘం పనిచేస్తోందనే అనుమానాలకు తావులేకుండా, ఎన్నికల సంఘం తన స్వతంత్రతను, నిష్పక్షపాత వైఖరిని నిరూపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే పరిస్థితులు ఏర్పడటం దేశానికి ప్రమాదకరమని అన్నారు. "ఓటు చోరీ అంటే ప్రజల తీర్పును దొంగిలించడమే. ప్రజల ఓటు హక్కును హరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. కోట్లాది మంది ఓటర్ల హక్కులపై ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు ఎన్నికల సంఘం మౌనంగా ఉండకూడదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి. ఆయన హయాంలో తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలపై సమగ్ర, నిష్పక్షపాత పునఃసమీక్ష జరగాలి. చట్టవిరుద్ధ చర్యలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి" అని డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, ప్రతి పౌరుడి ఓటు హక్కును సంరక్షించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఓటుతో ఏర్పడే ప్రభుత్వాల విషయంలో పారదర్శకత, ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాత వైఖరి అత్యంత అవసరమని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని న్యూఢిల్లీలో ప్రదర్శనలు నిర్వహించారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రతి ఓటు విలువను కాపాడటం కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని డా. సత్యం శ్రీరంగం స్పష్టం చేశారు.

ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర భువనేశ్వరి దేవస్థానము ఆలయంలో రెండవ రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 12



ఆలయ పూజారి తెలిపారు.

కూకట్పల్లి లోని ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర భువనేశ్వరి దేవస్థానము ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఆలయ పూజారి బి. విజయకుమార్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనేశ్వరి అమ్మవారికి శరన్నవరాత్రుల్లో ప్రతిరోజు ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, వివిధ అలం కరణ లో భాగంగా అమ్మవారు కుమారికా దేవి అలం కారణలో దర్శనమిచ్చారు అని అన్నారు. ఆలయంలో చిన్నారులకు కుమారికా పూజ మరియు సుహాసిని పూజలు దేవాలయ ప్రాంగణంలో చేయడం జరిగింది

అవాసా హోటల్‌లో ఘనంగా 'హైడి' ఫ్యాషన్ బ్రాండ్ ప్రారంభం



హైదరాబాద్, హైటెక్ సిటీ:తెహెల్కా న్యూస్

ప్రముఖ నటి అనన్య నాగళ్లకు చెందిన 'హైడి -- వేర్ ద ఫీలింగ్' ఫ్యాషన్ బ్రాండ్ ప్రారంభోత్సవం అక్టోబర్ 11న అవాసా హోటల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఈటల లక్ష్మిత, స్వప్న హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆధునికత, సంప్రదాయ శైలుల కలయికతో, ఆకర్షణీయ డిజైన్లు, అందమైన రంగులతో మహిళలకు సరికొత్త ఫ్యాషన్ అనుభూతిని అందించడమే 'హైడి' లక్ష్యం. దుస్తులు వ్యక్తిత్వాన్ని, ఆత్మవి శ్వాసాన్ని ప్రతిబింబించాలనే ఉద్దేశంతోనే 'వేర్ ద ఫీలింగ్' అనే నినాదాన్ని ఎంచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జంట నగరాల శెట్టిబలిజ సంఘం నూతన అధ్యక్షుడిగా పిచ్చేటి దేవేందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



హైదరాబాద్, తెహెల్కా న్యూస్

హెచ్ఎంటీ చింతల్ లోని ఆలయం వద్ద ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. మాజీ అధ్యక్షుడు దంపనబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరి ంచారు. కార్యక్రమంలో సెక్రటరీ దొమ్మేటి శ్రీనివాస్, ట్రెజరర్ కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు. శెట్టిబలిజ వర్గ అభివృద్ధి, ఐక్యత కోసం అందరూ కలిసి కృషి చేయాలని, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని నాయకులు పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లో ICAI హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉమెన్ సీఏ కల్చరల్ మీట్ ఘనంగా జరిగింది



తెహెల్కా న్యూస్

కనెక్ట్ – సెలెబ్రేట్– ఏమ్ పవర్ థీమ్‌తో నిర్వహించిన ఈ వేడుకలో మహిళా సీఏలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. తెలంగాణ దసరా సందర్భంగా బతుకమ్మ వేడుకలు, దాండియా, గర్భా నృత్యాలతో సందడిగా సాగింది. కార్యక్రమానికి మాజీ చైర్‌పర్సన్ జూా అపర్ణ సురభి హాజరయ్యారు. కన్వీనర్ జూా లక్ష్మీ నల్లమిల్లి, కో–కన్వీనర్లు జూా అంకిత సోని, జూా సిరీష గౌర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా, చైర్మన్ జూా గిర్ధారి లాల్ తోష్నివాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారిణి తేజశ్రీని అభినందించిన ఎర్రబెల్లి సతీష్ రావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 12



పోలీస్ శాఖ తరపున జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారిణి తేజశ్రీని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలోని బాబా బ్యాడ్మింటన్ కోర్టులో తేజశ్రీని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ, క్రీడల్లో యువత సాధిస్తున్న విజయాలు సమాజానికి గర్వకారణమని, రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ నాయకులు డి. అనిల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సురభి రమేష్ రావు, శ్రీధర్ రావు, బాబా బ్యాడ్మింటన్ కోర్టు మేనేజ్‌మెంట్ సభ్యులు రవి, యాదగిరి, ఈఎస్సార్ టీమ్ సభ్యులు, బాబా బ్యాడ్మింటన్ కోర్టు టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అశ్వరావుపల్లి ప్రాజెక్టు కాల్వలో నీటి ప్రవాహం పెంచాలి

-ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-10-2026

అశ్వరావుపల్లి ప్రాజెక్టు నుంచి ఆలేరు మీదుగా టంగుటూరు,గో లనుకొండ గ్రామాలకు వెళ్లే కాల్వ ను గోలనుకొండ వద్దరాష్ట్ర ప్రభు త్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు.ఈ సందర్భంగా నీటి ప్రవా హాన్ని పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంబంధిత అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... కాల్వ ద్వారా ఆయా గ్రామాలకు తగినంత నీరు అందే లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా కాల్వ లో నీటి ప్రవాహాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల ని కోరారు. టంగుటూరు, గోలనుకొండ గ్రామా లరైతులకుసాగు నీరు అందేలా నీటి విడుదలను పర్యవేక్షించా లని,క్షేత్రస్థాయిలో పరిస్థి తులను పరిశీలించి సమస్యలను పరిష్క రించాలని అధికారులకు సూచిం చారు. రైతుల అవసరాలను దృ ష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు సమ న్వయం తో పనిచే యాలని



బీర్ల అయిల య్య కోరారు.


బంగారం ధరలు


manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,49,680	10gms
22 kt	₹	1,37,200	10gms
SILVER	₹	2,28,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

మహేశ్వరంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి మల్లేష్ యాదవ్ దంపతుల ఆర్థిక సహకారం

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 12ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

మహేశ్వరం మండల కేంద్రంలోని సంగమేశ్వర స్వామి దేవాలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ స్లాబ్ పనులను ఘనంగా ప్రారంభించారు.ఈ స్లాబ్ నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును మాన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ వట్టేలా పుష్పమ్మ, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్ దంపతులు భరించేందుకు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా వట్టేలా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, మహేశ్వరం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మా ణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయి భక్తులకు అందుబాటులోకి వస్తే మండలంలోని అయ్యప్ప భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. శబరిమలకు వెళ్లలేని భక్తులు సైతం స్థానికంగా అయ్యప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.అయ్యప్ప దీక్ష చేపట్టే స్వాములు దీక్షా సమయంలో ఆలయంలో బస చేసేందుకు అవసరమైన వసతులు కూడా కల్పిం చాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఆలయ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఆలయ స్లాబ్ నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరించేందుకు మల్లేష్ యాదవ్ దంపతులు ముందుకు రావడంపై స్థానికులు, అయ్యప్ప భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దాతలు, భక్తులు తమ వంతు సహకారం అందించి ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా



చూడాలని పలువురు కోరారు.ఈ కార్యక్రమంలో శివగంగా దేవాలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ఉపసర్పంచ్ జోరాల రమేష్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య,శ్రీశైలం,వీరేశం పంతులు,గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి వజ్ర కిరీట సమర్పణ మహోత్సవం

- పాల్గొన్న టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 12ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రామకృష్ణాపురం:మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం డివిజన్‌లో ఉన్న అష్టలక్ష్మీ దేవాల యంలో శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి వజ్ర కిరీట ధారణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీమత్ప రమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శరగోపముని రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో అమ్మవారికి వజ్ర కిరీట సమర్పణ కార్యక్రమం జరిగింది.ఈ మహోత్సవంలో మహే శ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిలుక



ఉపేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగమల్లు శ్రవణ్ కుమార్,మేడం సుధాకర్ గుప్త, ఫౌండర్ చంద్రశేఖర్ గుప్తా, డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనరాజ్ గౌడ్, జంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన: డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

కోదాడ, అక్టోబర్ 12(తెహెల్కా న్యూస్)

కోదాడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం--2005 అమల్లోకి వచ్చి 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన సమాచారాన్ని పొందే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పాలనలో పారదర్శకత పెరగడంతో పాటు అధికారుల జవాబుదారీతనం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందవచ్చని వివరించారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో

వాలని, ప్రజల్లో ఈ చట్టంపై మరింత అవగాహన పెంపొందించాలని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి సూచిం చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం అంజి, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడు ఏనుగుల వీరాంజనేయులు, సమాచార హక్కు చట్టం 2005 కోదాడ టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె నూరుద్దీన్ ఉపాధ్య క్షులు బాణాల అబ్రహం, లింగ జగన్మోహన్రావు, చందు, రమేష్, ఎం వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

దసరా పండుగ ఘనంగా నిర్వ హించేలా ఏర్పాట్లు చేయాలి- కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-10-2026

ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 20.10.2026 న బ్రహ్మంగారి దేవాలయం,నల్ల గొండ రోడ్,రాంనగర్,22వ వార్డు భువనగిరి నందు దసరాపండుగ ను ఘనంగా నిర్వహించనున్నా మని మునిసిపల్ చైర్ పర్సన్ మరియు కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ఆలయంలో దసరా రోజున జమ్మి ఆకు తీసుకోవడానికి భువ నగిరి పట్టణ ప్రజలందరూ విచ్చే యడం ఆనవాయితీగా వస్తోంది. వేలాది మంది భక్తులు వచ్చే అ వకాశం ఉన్నందున,ప్రజల భద్ర త మరియు సౌకర్యార్థం ప్రతి సంవత్సరం మున్సిపాలిటీ తర పున చేయబడే ఏర్పాట్లను ఈ సంవత్సరం కూడా చేయవల సిందిగా కోరుచున్నాను. ప్రత్యేక పారిశుధ్యం ఆలయ పరి సర ప్రాంతాలు మరియు దారి మొత్తం ప్రత్యేక పారిశుధ్య పను లు,లైటింగ్ అలాగే ప్రజల రక్షణ కొరకు రద్దీని నియంత్రించుటకు బారికేడింగ్ ఏర్పాటు, త్రాగునీటి



సౌకర్యం బ్లీచింగ్ ఇతర ఏర్పాట్ల ను చేయాలని కోరడం జరిగింది.

స్వాతినక్షత్రం సందర్భంగాయాద గిరిగుట్టలో గిరి ప్రదక్షిణలో పాల్గొ న్న ప్రభు త్వ విప్ బీర్ల ఐలయ్య



తెహెల్కా న్యూస్ భువనగిరి 12-10-2026

తెలంగాణ రాష్ట్రంలోని ప్ర ముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా తెల్ల వారుజామున 3గంటలకు తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగి రిగుట్టలో నిర్వహించిన గిరి ప్రద క్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామి వారిని స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థన లు చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.స్వామివారి ఆశీస్సు లు ప్రజలందరిపై ఉండాలని, తె లంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉం డాలని, ప్రజలందరూ సుఖసంతో షాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు.

ఒక బోరు నడిస్తే.. మరో బోరు బంద్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్



తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 12ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కర్రెడ్ల నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లలో నీరు ఉన్నప్పటికీ, సరైన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.ఒక బోరు పనిచేస్తే మరో బోరు పనిచేయ కపోవడం, లో వోల్టేజీ, విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు విద్యుత్ సమస్యలు మరింత భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నీళ్లు ఉండి కూడా కరెంటు లేక పంటలు ఎండిపోవడం బాధాకరం.రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్ అందకపోతే వ్యవసాయం ఎలా సాగుతుందని ఆయన ప్రశ్నించారు.రైతే రాజు అని చెప్పే పాలకులు, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్య లను గుర్తించి పరిష్కరించాలని సూచించారు.రైతులకు నిరంత రాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, బోర్లకు సరిపడా విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యల కారణంగా ఇప్పటికే పంట నష్టపోయిన రైతులను గుర్తించి తగిన సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.రైతును కాపాడాలి.. వ్యవసాయాన్ని నిలబెట్టాలి!

లయన్స్ క్లబ్,స్వర్ణగిరి సేవా సమి తి ఆధ్వర్యంలో ఏరియా ఆసుప త్రి లో ఘనంగా ప్రసాద వితరణ కార్యక్రమం



తెహెల్కా న్యూస్ భువనగిరి12-10-2026

లయన్స్ క్లబ్ మరియు స్వర్ణగిరి సేవా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద లయన్స్ క్లబ్ మరియు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమి తి సంయుక్త ఆధ్వర్యంలో ప్రసా ద వితరణ కార్యక్ర మాన్ని ఘనం గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గావిచ్చేసిన పీసీసీ డెలిగేట్ తంగ ళ్లపల్లి రవి కుమార్ పేదలకు, రోగుల సహాయకులకు,ఆసుప త్రికి వచ్చిన వారికి అన్నప్రసాదా న్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. స్వర్ణగిరి వెంకన్నస్వామి ఆశీస్సులతో లయన్స్ క్లబ్ సభ్యు లు చేస్తున్న ఈ ప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో గొప్పదని కొని యాడారు.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారా దైవ సేవ చేసినట్లేనని,భువనగిరిలో ఇలాం టి సేవా కార్యక్రమాలకు తన పూ ర్తి సహకారం ఎల్లప్పుడూ ఉం టుందని తెలిపారు. ఈ ప్రసాద వితరణ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్వర్ణగిరి సేవా సమితి సభ్యులు, స్థానిక నాయకులు,ఆసుపత్రి సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగ వంతం చేసి, త్వరితగతిన పరిష్కరించాలి. జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్.



తెహెల్కా న్యూస్ భువనగిరి12-10-2026

భువనగిరి DAR హెడ్‌క్వార్టర్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా పోలీ సుల నెలవారీ క్రైమ్ రివ్యూ మీ టింగ్‌ను జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యా దవ్ నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, డీఎస్పీలు,సీఐ లు,ఎస్‌హెచ్‌ఓలు,ఎస్ఐలు,టెక్ని కల్ టీమ్,సీసీఎస్,సైబర్ క్రైమ్, డీసీఆర్‌బీ అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఈ నెల వరకు నమోదైన కేసులు,పెండిం గ్‌లో ఉన్న కేసుల పురోగతిని డివిజన్ల వారీగా సమీక్షించారు. ముఖ్యంగా పోక్సో,వరకట్నవేధిం పులు,హత్య కేసులు వంటి తీవ్ర మైన కేసుల దర్యాప్తుపై ప్రత్యేకం గా చర్చించారు.పెండింగ్ కేసుల ను ప్రాధాన్యత క్రమంలో తీసుకొ ని,సమర్థవంతమైన దర్యాప్తుతో వీలైనంత త్వరగా పరిష్కరించా లని ఎస్పీ అధికారులను ఆదే శించారు. కేసుల ఛేదనలో ఆధునిక సాంకే తిక పరిజ్ఞానాన్ని సమర్థవంతం గా వినియోగిం చాలని,సాక్ష్యా ధారాల సేకరణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో పెండింగ్ కేసుల పురో గతినిడీఎస్పీలు నిరంతరం పర్య వేక్షిస్తూ, సంబంధిత అధికారుల తో సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రజలకు సత్వర న్యాయం అం దించే లక్ష్యంతో అధికారులు స మన్వయంతో పనిచేస్తూ,కేసుల దర్యాప్తులో నాణ్యతను పెంచా లని జిల్లా ఎస్పీ సూచించారు.

తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో అంబరాన్ని తాకిన బతుకమ్మ సంబరాలు

-బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడిన మహిళలు

-పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

(హైదరాబాద్, అక్టోబర్ 12 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ గౌరవానికి, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి ప్రతీక అని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ సం స్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు.తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సంబరాల్లో శాసనసభ సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొని ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. బంతి, చామంతి, గునుగు, తంగేడు పూలతో అందంగా పేర్చిన బతుక మ్మలను మధ్యలో ఉంచి, మహిళా ఉద్యోగులు, సిబ్బంది చుట్టూ చేరి “బతు కమ్మ బతుకమ్మ ఉయ్యాలో” అంటూ పాటలు పాడుతూ ఆడి పాడారు.మహిళలంతా బతుక మ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడా రు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయత, ఉత్సాహం మధ్య సాగిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం సోమవారం సాయంత్రం రంగురంగుల పూలతో, ఆడపడుచుల ఆనంద కోలాహలంతో కళకళలాడింది. బతుకమ్మ వేడుకల్లో శాసన మం డలి సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , శాసనసభ సెక్రెటరీ ఆర్. తిరు పతి , శాసనసభ, శాసన మండలి ఉన్నతాధి కారులు, మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విధి నిర్వహణలో విశేష ప్రతిభ.. 120 మంది పోలీస్ సిబ్బందికి ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ప్రశంసా పత్రాలు.నేరాల ఛేదన,కోర్టుల్లో శిక్షలు పడేలా కృషి,సైబర్ నేరాల నియంత్రణ,గణేష్ బందోబస్తులో అంకితభావంతో పనిచేసిన సిబ్బందికి అభినందనలు

తెహెల్కా న్యూస్‌భువనగిరి12-10-2026



యాదాద్రి భువనగిరి జిల్లా పోలీ స్ శాఖలో విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచి, నేరాల నియంత్రణ,కేసుల దర్యా ప్తు,న్యాయస్థానాల్లో నేర స్తులకు శిక్షలు పడేలా కృషి చేయడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ లో విశేష సేవలు అందించిన మొత్తం 120 మంది పోలీస్ అధి కారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. తుర్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో నమోదైన పోక్సో, అత్యాచా ర కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా సమర్థవంతంగా న్యాయ వాదన చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ రెడ్డిని, భువనగిరి కోర్టులో ఆయన అందించిన సేవల ను గుర్తిస్తూ ఎస్పీ అభినంది ంచారు. అదేవిధంగా బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సంచ లనాత్మక హత్య కేసు ఛేదన లో కీలకంగా వ్యవహరిం చిన పోలీసు ల కృషితో పాటు,గుండాల పోలీ స్ స్టేషన్‌కు సంబంధించిన ఎస్సీ/ఎస్టీ కేసులో నింది తుడికి శిక్ష ప డేలా న్యాయ పరంగా కృషి చేసి న నల్గొండ ఎస్సీ/ఎస్టీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నర్సింహను ఎస్పీ ప్రత్యేకంగా అభినంది ంచారు. అలాగే గణేష్ నిమజ్జ నోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికా రులు, సిబ్బందితో పాటు, వివిధ సైబర్ నేరాలను ఛేదించ డంలో చురుకైన పాత్ర పోషించి బాధితులకు న్యాయం అందిం చేందుకు కృషి చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ IPS మాట్లా డుతూ.. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత,వృత్తి నైపుణ్యం కనబ రిచి ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అభినం దనలకు అర్హు లు.నేరస్తులకు శిక్షలు పడేలా సమం ్థవంతమైన దర్యాప్తు,పటి ష్టమైన న్యాయవాదన ఎంతో కీలకం.ప్రజల భద్రత కోసం అంకి తభావం తోపనిచేసే సిబ్బంది సేవ లను గుర్తించి ప్రోత్స హించడం పోలీస్ శాఖబాధ్యతఇదే స్ఫూర్తి తో భవిష్య త్తులోనూ మరింత బాధ్యతాయుతంగా పనిచేయా అని సూచించారు.

ప్రజావాణిలో ఫిర్యాదు.. వాటర్ ట్యాంకుల స్థలంపై విచారణకు వినతి బీజేపీ నేత వనంపల్లి శ్రవణ్

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 12ప్రతినిధి ఈ.పద్మారావు కావు:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామంలోని కల్లు కాంపౌండ్ వెనుక ఉన్న మంచినీటి ట్యాంకుల స్థలానికి సంబంధించిన సమస్యపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెల్లడించాలని బీజేపీ మహేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్ సం బంధిత అధికారులను కోరారు. ఈ మేరకు ప్రజా వాణిలో ఫిర్యాదు చేయడంతో పాటు, మహేశ్వరం తహసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాలు అందజేశారు.గత సుమారు 50 ఏళ్లుగా ఈ ప్రాంతంలో మంచినీటి ట్యాంకుల ద్వారా గ్రామ ప్రజలకు నీటి సరఫరా జరుగుతున్నట్లు తనకు తెలిసిన సమాచారం ఆధారంగా ఆయన తెలిపారు. సదరు స్థలానికి సంబంధించిన సర్వే నంబరు, యాజమాన్య వివరాలు, పాత, ప్రస్తుత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, అధికారిక సర్వే ద్వారా స్థల హద్దులను నిర్ధారించాలని కోరారు.గతంలో గ్రామస భలోనూ ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. స్థలం తమదని కొందరు వ్యక్తులు పత్రాలు చూపిస్తున్నట్లు, అక్కడి ప్రహరీ గోడ తొలగిం చబడినట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ అంశాలపై పత్రాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, సదరు స్థలం శ్మశానవాటిక లేదా కబరస్తాన్‌గా రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉంటే, ఆ నమోదు ఎప్పుడు, ఏ ఆధారాలతో జరిగిందో సంబంధిత పత్రాలను పరిశీలించి స్పష్టత ఇవ్వాలని కోరారు.

-వాటర్ ట్యాంకుల ప్రాంగణంలో అపరిశుభ్రత

మంచినీటి ట్యాంకుల ప్రాంగణంలో ఖాళీ బీర్ బాటిళు ్లు, మద్యం సీసాలు, ఇతర చెత్తాచెదారం పడవేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని వనంపల్లి శ్రవణ్ తెలిపారు. ప్రహరీ గోడ లేకపోవడంతో అపరిశుభ్రత పెరిగి, దుర్వాసన, దోమల వ్యాప్తి వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, మంచినీటి భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రాంగణాన్ని శుభ్రం చేయడంతో పాటు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.వాటర్ ట్యాంకుల స్థలానికి సంబంధించిన రికార్డుల పరిశీలన, అధికారిక సర్వే, స్థల హద్దుల నిర్ధారణ, ప్రాంగణ పరిశుభ్రత, ట్యాంకుల భద్రతపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజావాణిలో,



తహసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమర్పి ంచిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తెలియజే యాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి పాండు నాయక్, సీనియర్ నాయ కులు పంతులు, భీమనపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు రికార్డుల ఆధారంగా విచారణ జరిపి, ప్రజా ప్రయోజనాలను కాపాడేలా చట్టప్రకారం శాశ్వత పరిష్కారం చూపాలని వనంపల్లి శ్రవణ్ కోరారు.వనంపల్లి శ్రవణ్

తెలంగాణలో విద్యుత్ కొరతతో రైతుల విలవిల

-గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడెందుకు?

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ఎక్కడ?

-విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి -- రైతులకు నష్టం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 12ప్రతినిధి ఈ.పద్మారావు కావు:



తెలంగాణ:రాష్ట్రంలో విద్యుత్ సరఫరా సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు,మరోవైపు భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోరుబావులపై ఆధార పడిన రైతులు పంటలను కాపాడుకునేందుకు నానా కష్టాలు పడుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు,తక్కువ వోల్టేజీ సమస్యలు రైతుల కష్టాలను మరింత పెంచుతున్నాయి.గతంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా విషయంలో ఇలాంటి ఇబ్బందులు లేవని భావించిన రైతులు, ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలతో ఆందోళన చెందుతున్నారు.గతంలో లేని సమస్యలు ఇప్పుడు ఎందుకు తలెత్తుతున్నాయి? విద్యుత్ డిమాండ్ పెరిగితే అందుకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను ఎందుకు బలోపేతం చేయలేదు? అనే ప్రశ్నలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి.విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలకు సమయానికి నీరు అందక ఎండిపోయే ప్రమాదం ఏర్పడుతోంది.తక్కువ వోల్టేజీ కారణంగా మోటార్లు,స్టార్టర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బ తింటే వాటి మరమ్మతుల భారం కూడా రైతులపైనే పడుతోంది.ఇప్పటికే విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు, సాగు ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు విద్యుత్ సమస్య అదనపు భారంగా మారు తోంది.ఇటీవల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసనలు.కొన్ని ప్రాంతాల్లో తక్కువ వోల్టేజీ కారణంగా వ్యవసాయ మోటార్లు దెబ్బతింటున్నాయి.ఈ పరిస్థితులు వ్యవసాయ విద్యుత్ సరఫరాపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఎంత అవసరమో స్పష్టం చేస్తున్నాయి.ప్రభుత్వం,విద్యుత్ శాఖ అధికా రులు కేవలం సరఫరా చేస్తున్నామని చెప్పడం కాకుండా,గ్రామాల్లో రైతులకు వాస్తవంగా ఎన్ని గంటలు విద్యుత్ అందుతోంది? వోల్టేజీ ప్రమాణాలు పాటిస్తున్నారా? తరచూ విద్యుత్ నిలిచిపోవడానికి కారణాలేమిటి? అనే అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలి.

-రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత.

విద్యుత్ సమస్యలను రాజకీయ విమర్శలకే పరిమితం చేయకుండా,రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి.అవసరమైన చోట అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలి.పాత విద్యుత్ లైన్లను బలోపేతం చేయాలి. మరమ్మతులను వేగవంతం చేయాలి.విద్యుత్ సరఫరా సమయాలను ముందుగానే ప్రకటించి,అంతరాయాలు ఏర్పడితే రైతులకు సమాచారం అందించాలి.విద్యుత్ కొరతకు ప్రధాన కారణాలు ఏమిటి? ఉత్పత్తి తగ్గిందా? డిమాండ్ పెరిగిందా? లేక సరఫరా వ్యవస్థలో లోపాలు న్నాయా? అన్న విషయాలను ప్రభుత్వం ప్రజలకు వివరించాలి. సమస్య ఎక్కడ ఉన్నా దాన్ని గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంది.రైతు పంటను కాపాడుకోలేకపోతే కుటుంబం ఆర్థికంగా నష్టపోతుంది. ఒక పంట దెబ్బతింటే ఆ ప్రభావం తదుపరి సాగుపైనా పడుతుంది. అందువల్ల విద్యుత్ సమస్యను సాధారణ అంతరాయంగా కాకుండా, వ్యవసాయంపై ప్రభావం చూపే కీలక సమస్యగా ప్రభుత్వం పరిగణించాలి.

మా ప్రధాన డిమాండ్లు:

– వ్యవసాయానికి నాణ్యమైన, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విద్యుత్ సరఫరా చేయాలి.

– తక్కువ వోల్టేజీ,తరచూ ట్రిప్పింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

– మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినకుండా అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలి.

– విద్యుత్ కొరతకు కారణాలు, తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి.

– విద్యుత్ సమస్యలతో పంటలకు నష్టం వాటిల్లిన రైతులను గుర్తించి,నిబంధనల ప్రకారం సహాయక చర్యలు చేపట్టాలి.

రైతులకు ఇచ్చే హామీలు క్షేత్రస్థాయిలో అమలవు తున్నాయా లేదా అన్నది ప్రభుత్వం పరిశీలించాలి. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించి,రైతుల పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

బిజినెస్

2 రోజులు.. రూ.24,000 కోట్ల విక్రయాలు



పండగ సీజన్ నేపథ్యంలో ఈ-కామర్స్ సంస్థల విక్రయాలు ఊపందుకున్నాయి. పండగ సేల్ ప్రారంభమైన రెండు రోజుల్లోనే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, అజియో తదితర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా సుమారు రూ. 24,000 కోట్ల విలువైన ఉత్పత్తుల అమ్మకాలు జరిగినట్లు కన్సల్టెన్సీ సంస్థ రెడ్‌సీర్ అంచనా వేసింది. ఈ రెండు రోజుల్లో సాధారణ రోజువారీ వ్యాపారం కంటే ఆర్డర్ల సంఖ్య ఆరు రెట్లు పెరిగిందని తెలిపింది. సుమారు 6 నుంచి 6.5 కోట్ల వినియోగదారులు దాదాపు 8-9 కోట్ల ఆర్డర్లు చేసినట్లు వెల్లడించింది. మొత్తం అమ్మకాల్లో స్మార్ట్‌ఫోన్ల వాటా 30-40 శాతం (రూ.9,100-9,600 కోట్లు), కన్స్యూమర్ ఎలక్ష?ట్రానిక్స్, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు వంటి గృహోపకరణాల వాటా 25-27 శాతం (రూ.6,000-6,500 కోట్లు), ఫ్యాషన్ ఉత్పత్తుల వాటా 15-18 శాతం (రూ.3,630-4,350 కోట్లు) ఉన్నట్లు రెడ్‌సీర్ అంచనా వేసింది.

'పొరపాటున డబ్బులు పంపాం'.. ఈ ఫోన్ కాల్ వస్తే జాగ్రత్త.. ఎస్‌బీఐ హెచ్చరిక!



మీ బ్యాంకు ఖాతాలో అకస్మాత్తుగా రూ.100 లేదా రూ.500 జమయ్యాయి. కాసేపటికే ఓ ఫోన్ కాల్.. 'అయ్యో! పొరపాటున మీ ఖాతాకు డబ్బులు పంపించాం. దయచేసి తిరిగి పంపండి' అంటూ అవతలి వ్యక్తి అభ్యర్థన. మన డబ్బులు కాకపోవడంతో వెంటనే తిరిగి పంపించాలనుకుంటున్నారా? ఒక్క నిమిషం ఆగండి! మీరు పంపే డబ్బులే కాదు.. మీ ఖాతాలో ఉన్న సొమ్ము కూడా ప్రమాదంలో పడొచ్చు. ఈ తరహా మోసంపై దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బీఐ ఖాతాదారులను అప్రమత్తం చేసింది.

-చిన్న మొత్తంతో నమ్మకం.. పెద్ద మొత్తానికి టోకరా!

ఈ మోసాన్ని 'జంప్డ్ డిపాజిట్ స్కామ్'గా పిలుస్తున్నారు. సైబర్ నేరగాళ్లు తొలుత బాధితుల ఖాతాల్లో చిన్న మొత్తాన్ని జమ చేస్తారు. ఆ తర్వాత పొరపాటున పంపించామని చెబుతూ ఫోన్ చేస్తారు. డబ్బులు తిరిగి పంపాలని కోరతారు. ఇక్కడే అసలు మోసం మొదలవుతుంది. సాధారణంగా డబ్బులు పంపాల్సిందిగా అడగడానికి బదులు.. యూపీఐ ద్వారా పేమెంట్ రిక్వెస్ట్ పంపిస్తారు. బాధితుడు దాన్ని ఆమోదిస్తే.. జమ చేసిన చిన్న మొత్తానికి బదులుగా ఖాతాలోంచి పెద్ద మొత్తంలో డబ్బులు మాయమయ్యే ప్రమాదం ఉంది.

-తొందరపెడతారు.. భావోద్వేగాలతో ఆడుకుంటారు!

ఈ తరహా మోసాల్లో నేరగాళ్లు బాధితులను కంగారు పెట్టే ప్రయత్నం చేస్తారు. అత్యవసరమని, వెంటనే డబ్బులు పంపాలని ఒత్తిడి చేస్తారు. వారి మాటలు నమ్మి తొందరపడి యూపీఐ రిక్వెస్ట్‌ను ఆమోదిస్తే ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. చిన్న మొత్తాన్ని ముందుగా జమ చేయడం ద్వారా బాధితుల్లో నమ్మకం కలిగించడమే ఈ ముఠాల ప్రధాన వ్యూహం.

-ఎస్‌బీఐ సూచిస్తున్న జాగ్రత్తలివే!

జాతీయ సైబర్ భద్రత ప్రత్యేక ప్రచారం 6.0లో భాగంగా ఎస్‌బీఐ ఈ మోసంపై హెచ్చరికలు జారీ చేసింది. అనుమానాస్పద కాల్స్ వస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అనుమానం కలిగించే నంబర్లను బ్లాక్ చేసి, బ్యాంకుకు ఫిర్యాదు చేయాలని తెలిపింది. అత్యవసరమంటూ వచ్చే యూపీఐ చెల్లింపు అభ్యర్థనలను ధ్రువీకరించకుండా ఆమోదించొద్దని స్పష్టం చేసింది.

-డబ్బులు జమైతే ఏం చేయాలి?

మీరు ప్రారంభించని యూపీఐ పేమెంట్ రిక్వెస్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించవద్దు. గుర్తు తెలియని వ్యక్తి పంపిన డబ్బులను తిరిగి పంపేందుకు తొందరపడకండి. బ్యాంకు అధికారిక నంబరుకు ఫోన్ చేయడం లేదా సమీప శాఖను సంప్రదించడం మంచిది. ఖాతాలో జమ అయిన మొత్తంపై బ్యాంకు సిబ్బందికి వివరించి, తదుపరి చర్యలు వారి సూచనల మేరకు తీసుకోండి. బ్యాంకు పేరుతో వచ్చే కాల్స్‌ను కూడా జాగ్రత్తగా ధ్రువీకరించండి.

దేశీయంగా ఎలక్ట్రిక్ కారు తయారీ: ఆడి



దేశీయంగా బ్యాటరీ ఎలక్ట్రిక్ వెహికిల్ (బీఈవీ)ను తయారు చేయనున్నట్లు ఆడి ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు. దీనిపై రాబోయే రెండు నెలల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. అంతే కాకుండా వచ్చే మూడేళ్లలో లగ్జరీ కార్ల విభాగంలో మార్కెట్ వాటాను 8 శాతం నుంచి 16 శాతానికి పెంచు కోవాలని లక్ష్యంగా పెట్టు కు న్నట్టు చెప్పారు. ఇందుకోసం వినియోగ దారులకు ప్రాధాన్యం ఇవ్వడం, కొత్త ఉత్పత్తుల ను తీసుకురావడం, డీలర్‌షిప్ నెట్‌వ ర్క్‌ను విస్తరించాలనే వ్యూహంతో ఉన్నామని తెలిపారు.

సచిన్, యువీ, గంభీర్‌లను ఎందుకు తప్పించామో వాళ్లకు తెలుసు- సందీప్ పాటిల్



భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్, గౌతమ్ గంభీర్, జహీర్ ఖాన్ వంటి వారిని జట్టు నుంచి ఎందుకు తప్పించాల్సి వచ్చిందో లేదా వారు ఎందుకు రిటైర్ అవ్వాల్సి వచ్చిందో ఆ కారణాలు వారికే తెలుసని భారత మాజీ క్రికెటర్, మాజీ చీఫ్ సెలెక్టర్ సందీప్ పాటిల్ తెలిపాడు. భారత క్రికెట్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వ్యక్తిగత సంబంధాల కంటే దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేయాల్సి వచ్చిందని స్పష్టం చేశాడు. 1983 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడైన సందీప్ పాటిల్, 2012 నుంచి 2016 వరకు ఐదుగురు సభ్యుల సీనియర్ సెలక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించాడు. ఈ కాలంలో భారత జట్టులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. దూరదర్శన్‌లో ప్రసారమైన 'ది గ్రేట్ ఇండియన్ క్రికెట్ షో'లో పాటిల్ ఈ విషయాలను వెల్లడించాడు. "ముందుగా ఒకటి స్పష్టం చేయాలనుకుంటున్నాను. ఈ నిర్ణయాలు నేను ఒక్కడినే తీసుకున్నవి కావు. ఐదుగురు సభ్యుల సెలక్షన్ ప్యానెల్ ఉండేది, నేను దానికి ఛైర్మన్‌ను మాత్రమే. మేము తీసుకున్న ప్రతి నిర్ణయం భారత క్రికెట్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్నదే" అని వివరించాడు. 2011 వన్డే ప్రపంచకప్ విజయం తర్వాత భారత జట్టులో సమూల మార్పులు అవసరమయ్యాయి. ఈ క్రమంలోనే పలువురు సీనియర్ ఆటగాళ్ల స్థానంలో యువ ప్రతిభకు అవకాశం కల్పించారు. "సచిన్, గంభీర్, యువరాజ్, జహీర్ వంటి గొప్ప ఆటగాళ్లు జట్టుకు దూరమవడం బాధాకరమే. కానీ, ఆ కారణాలు వారికి తెలుసు. సెలెక్టర్లుగా దేశం, బీసీసీఐ, భారత క్రికెట్ ప్రయోజనాలకు మొదటి స్థానం ఇవ్వడమే మా కర్తవ్యం" అని పాటిల్ తెలిపాడు. ఆటగాళ్లతో స్నేహం ఉండొచ్చు కానీ, వృత్తిపరమైన బాధ్యతల విషయంలో ఒక హద్దు ఉండాలని పాటిల్ అభిప్రాయపడ్డాడు. "అతడు నా స్నేహితుడు కాబట్టి జట్టులోకి తీసుకుంటాను అని చెప్పలేం. ఈ బాధ్యతను చాలా సీరియస్‌గా తీసుకోవాలి. కొన్నిసార్లు మనకు నచ్చని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది, కానీ భారత జట్టు మంచి కోసమే వాటిని అమలు చేయాలి" అని పేర్కొన్నాడు. తమ నిర్ణయాలు దీర్ఘకాల స్నేహాలను కూడా ప్రభావితం చేశాయని, అయినా జట్టు ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశాడు.

బ్యాటర్ మనసు చదివేస్తా.. అందుకే వికెట్లు: నమన్ ధీర్



వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో అద్భుత ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఆల్-రౌండర్ నమన్ ధీర్, తన బౌలింగ్ వ్యూహాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బ్యాటర్ ఉద్దేశాలను ముందే పసిగట్టడం వల్లే బంతిని ఎలా సంధించాలనే దానిపై నిర్ణయాలు తీసుకుంటానని తెలిపాడు. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 14 పరుగుల తేడాతో గెలిచి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో 224 పరుగుల లక్ష్య ఛేదనలో ప్రమాదకరంగా మారుతున్న షిమ్రాన్ హెట్మెయర్, కమిల్ పూరన్‌లను ఔట్ చేసి ధీర్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ.. తన బౌలింగ్ ప్రణాళికలను వివరించాడు. "ఒక ఆఫ్-స్పిన్నర్‌గా నా వద్ద ఎక్కువ వేరియేషన్లు ఉండవు. అందుకే లైన్ అండ్ లెంగ్త్, పేస్ మార్పులపైనే ఎక్కువగా ఆధారపడతాను. టీ20 క్రికెట్‌లో వికెట్ తీయడం కంటే గొప్ప విషయం మరొకటి లేదు. దాడి చేయడమే కొన్నిసార్లు ఉత్తమ రక్షణ అవుతుంది. నేను కూడా బ్యాటర్ కావడంతో, ప్రత్యర్థి బ్యాటర్ స్టాన్స్, బ్యాక్‌లిఫ్ట్, అతను ఆడాలనుకుంటున్న షాట్లను గమనిస్తాను. ఈ చిన్న విషయాలు బౌలింగ్‌లో నాకు బాగా సహాయపడతాయి" అని ధీర్ వివరించాడు. కమిల్ పూరన్ వికెట్ గురించి మాట్లాడుతూ.. అది ఒక ప్రణాళిక ప్రకారం జరిగిందని చెప్పాడు. "పూరన్ ప్రతీ బంతిని లెగ్ సైడ్ ఆడేందుకు ప్రయత్నిస్తూ, చేతులు ఫ్రీ చేసుకోవడానికి చూస్తున్నాడు. అతనికి రూమ్ ఇవ్వకుండా బౌలింగ్ చేయాలనుకున్నాను. మొదటి రెండు బంతుల్లో పొరపాట్లు చేసినా, అతను భారీ షాట్‌కు ప్రయత్నిస్తాడని నాకు తెలుసు. అనుకున్నట్టుగానే, నేను కోరుకున్న షాట్ ఆడి స్క్వేర్-లెగ్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు" అని తెలిపాడు.

స్పోర్ట్స్

రంజీ ట్రోఫీకి అన్యాయం

బీసీసీఐ షెడ్యూలింగ్‌పై గవాస్కర్ అసంతృప్తి



భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రంజీ ట్రోఫీకి ప్రాధాన్యత ఇవ్వకుండా, అదే సమయంలో ఇండియా 'ఏ' మ్యాచ్‌లను షెడ్యూల్ చేయడాన్ని ఆయన తప్పుబట్టాడు. ఈ విధానం వల్ల దేశవాళీ టోర్నీ ప్రాధాన్యతను బీసీసీఐయే తగ్గిస్తోందని ఆయన విమర్శించాడు. రంజీ ట్రోఫీ సీజన్ కొనసాగుతుండగా ఇండియా 'ఏ' మ్యాచ్‌లు నిర్వహించడం వల్ల చాలా మంది కీలక ఆటగాళ్లు తమ రాష్ట్ర జట్లకు అందుబాటులో ఉండటం లేదని గవాస్కర్ అన్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియా 'ఏ'తో జరిగిన మ్యాచ్ కారణంగా రజత్ పటిదార్, దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్ వంటి ఆటగాళ్లు తమ జట్ల తొలి రంజీ మ్యాచ్‌లకు దూరమయ్యారని గుర్తుచేశాడు. త్వరలో జరగనున్న న్యూజిలాండ్ 'ఏ' పర్యటనతో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని ఆందోళన వ్యక్తం చేశాడు. "రంజీ ట్రోఫీలో అగ్రశ్రేణి ఆటగాళ్లు పాల్గొనక పోవడం వల్ల దేశవాళీ క్రికెటర్ల నిజమైన సత్తాను అంచనా వేయడం కష్టంగా మారుతోంది. రంజీల్లో రాణించిన కొందరు అంతర్జాతీయ స్థాయిలో ఇబ్బంది పడటం మనం చూస్తున్నాం" అని గవాస్కర్ పేర్కొన్నాడు. పోటీ బలహీనపడితే ఒక బ్యాటర్ 2000 పరుగులు చేయడం, బౌలర్ 100 వికెట్లు తీయడం వంటి తప్పుడు గణాంకాలు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించాడు. అన్ని రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ప్లేట్ డివిజన్‌ను చేర్చడం వల్ల టోర్నీ మొత్తం ప్రమాణాలు తగ్గాయని కూడా గవాస్కర్ అన్నాడు.

సుహాస్, సంజనల 'హైడ్ & సిల్క్' టైటిల్ ప్రోమోను లాంచ్ చేసిన వరుణ్ తేజ్





విభిన్నమైన కథలతో, సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న యువ నటుడు సుహాస్ తన కొత్త చిత్రాన్ని ప్రకటించారు. సుహాస్, సంజన ప్రధాన పాత్రలలో నటిస్తున్న ఈ ద్విభాషా చిత్రానికి 'హైడ్ & సిల్క్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు సోమవారం చిత్రబృందం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. తెలుగులో ఈ సినిమా టైటిల్ ప్రోమోను మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ విడుదల చేయగా, తమిళ ప్రోమోను నటుడు సూరి ఆవిష్కరించారు. ప్రముఖ తమిళ నిర్మాత కార్తికేయన్ సంతానంకు చెందిన స్టోన్ బెంచ్ స్టూడియోస్ సంస్థ 'హైడ్ ఎ సిల్క్' చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెడుతోంది. మిశ్రిలాల్ పిక్చర్స్‌కు చెందిన వర్తికా జైన్‌తో కలిసి వారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మండాడి' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత సుహాస్ నటిస్తున్న ఈ సినిమాలో, 'లబ్బర్ పందు', 'డీసీ' చిత్రాలతో గుర్తింపు పొందిన సంజన హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటుడు తనికెళ్ల భరణి ఒక కీలక పాత్ర పోషిస్తుండగా, నందు, కరుణాకరన్ ఇతర ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ వద్ద దర్శకత్వ శాఖలో పనిచేసిన రాజేంద్ర బాల, ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆయనే ఈ చిత్రానికి కథను కూడా అందించారు. విడుదలైన టైటిల్ ప్రోమో సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఒక చేనేత కార్మికుడికి, ఓ ఆధునిక యువతికి మధ్య నడిచే కథగా ఇది ఉండబోతోందని ప్రోమో సూచిస్తోంది. "ప్రతి చీరకూ దాన్ని కట్టుకోవాల్సిన ఓ మహిళ రాసిపెట్టి ఉంటుంది, దాని అందం కేవలం నేతలో ఉండదు" అంటూ చేనేత కార్మికుడు చెప్పే సంభాషణలు కథలోని లోతును తెలియజేస్తున్నాయి. వారి విభిన్న ప్రపంచాల మధ్య సాగే ఈ ప్రయాణం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి అమృత్ రామ్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, కార్తీక్ పలానీ సినిమాటోగ్రాఫర్‌గా, షఫీక్ మహమ్మద్ అలీ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. 'యానిమల్', 'పేట' వంటి భారీ చిత్రాలకు పనిచేసిన సురేష్ సెల్వరాజన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరించడం విశేషం. ఈ బలమైన సాంకేతిక బృందం సినిమా స్థాయిని మరింత పెంచుతోంది.

మమతతో మీ ఫైట్ సూపర్ లాలూతో చెప్పిన నటి ప్రియాంక చౌదరి

ప్రముఖ నటి ప్రియాంక చాహర్ చౌదరి.. ఆర్జేడీ అధినేత, రాజకీయ ఉద్దండుడు లాలూ ప్రసాద్ యాదవ్‌ను కలిశారు. ప్రస్తుతం ఆమె పాల్గొంటున్న 'రైజ్ అండ్ ఫాల్' అనే రియాలిటీ షో వేదికగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లాలూపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ, పార్లమెంటులో జరిగిన ఓ పాత, సరదా సంఘటనను ఆమె గుర్తుచేశారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.షోలో లాలూను చూసిన ప్రియాంక "నేను మీ వీడియోలన్నీ చూస్తుంటాను. అప్పుడ ప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో మీ పేరు వెతికి రీల్స్ అన్నీ చూస్తాను. మీరంటే నాకు చాలా ఇష్టం. మీరు చాలా ఫన్నీగా ఉంటారు. మీ మాటలు నాకు భలే నవ్వు తెప్పిస్తాయి" అని అన్నారు. తన కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ఈ షోలో పోటీదారుగా ఉండ టంతో, ఆయనకు మద్దతు తెలిపేందుకు లాలూ ప్రసాద్ యాదవ్ షోకు హాజరయ్యారు. ఈ క్రమంలో, గతంలో పార్లమెంటులో పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీతో రైల్వే ప్రాజెక్టుల విషయంలో లాలూకు జరిగిన సంభాషణను ప్రియా ంక గుర్తుచేసుకున్నారు. "రైలు కావాలని వారు అడగలే దంటారు. అడగలేదని మీరంటారు. అడగ కపోతే ఎలా వస్తుంది? అంటూ మీరు మాట్లాడిన తీరు చాలా ఫన్నీగా ఉంటుంది" అని ప్రియాంక ఆనాటి ప్రసంగాన్ని గుర్తుచేయడంతో లాలూ నవ్వారు. 'రైజ్ అండ్ ఫాల్' అనేది అధి కారం, వ్యూహాల చుట్టూ సాగే గేమ్ షో. ఇందులో 15 మంది కంటెస్టెంట్లు 42 రోజుల పాటు పోటీప డతారు. మాజీ క్రికెటర్ వీరేందర్ సెహ్వాగ్ ఈ షోకు హోస్ట్‌గా వ్యవహరి స్తున్నాడు. ప్రియాంక, తేజ్ ప్రతాప్‌తో పాటు స్వర భాస్కర్, కరణ్ పటేల్, గౌతమ్ గులాటి వంటి ప్రముఖులు ఇందులో పాల్గొంటున్నారు. బనిజయ్ ఆసియా నిర్మించిన ఈ షో అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌లో ప్రసారం అవుతోంది.





మేధ, జై జాస్తి జంటగా మైత్రీ మూవీ మేకర్స్ కొత్త చిత్రం

టాలీవుడ్‌లో సీనియర్ నటుడు శ్రీకాంత్ కుమార్తె మేధ మేకా హీరోయిన్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి నెలకొంది. జై జాస్తి హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి 'మైత్రీ ఇన్ లవ్' అనే వర్కింగ్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. సోమవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. "వారితో మొదలై, మీ హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునే ప్రేమకథ ఇది" అనే వ్యాఖ్యతో ఈ పోస్టర్‌ను పంచుకుంది. ఇది ఒక అందమైన ప్రేమకథగా రూపుదిద్దు కోనుందని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి పృథ్వీ వనం దర్శకత్వం వహిస్తుండగా, మహేశ్ బాబు. పి క్రియేటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కొత్త సినిమా టైటిల్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. కాగా, నేటి ముహూర్తం ఈవెంట్ కు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నటుడు శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. దర్శకురాలు నందినిరెడ్డి ముహూర్తం షాట్ కు క్లాప్ కొట్టారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com